

శేఖర్‌రెడ్డి ఆగడాల నుంచి కాపాడండి

'యువగళం'నేత నారాలోకేష్‌కు వినతి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, చిల్లకూరు

'చిల్లకూరు, కోట మండలాల్లో తీరప్రాంత గ్రామాల్లో సిలికాను తవ్వుకునేందుకు 84 మందికి ప్రభుత్వం అనుమతులిచ్చిందని, అయితే సిలికా వ్యాపారాన్ని పంచాయతీ తీర్మానం లేకుండా శేఖర్‌రెడ్డి అనే వ్యాపారికి అప్పజెప్పి మా పొట్ట కొట్టారు' అని లీజుదారులు, గ్రామస్తులు వాపోయారు. యువగళం పాదయాత్రలో భాగంగా గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలం ఆకువారిపాలెం గ్రామంలో యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. పాదయాత్ర కాకువారిపాలెం, వేలపాలెం, తూర్పు కనుమూరు, చింతవరం, ఏలూరు మెమోడి గ్రామాల్లో ఘన స్వాగతం పలికారు.

ఆకువారిపాలెం గ్రామస్తులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అత్యధికంగా ఉన్నాయని, వాటిలో సిలికా ఖనిజం అధికంగా ఉందని, ప్రభుత్వం కొంతమందికి డికెటి పట్టాలను పంపిణీ చేసిందని, కొంతమంది పట్టాలు లేకుండానే ప్రభుత్వ భూములుసాగు చేసుకుంటున్నారని తెలిపారు. శేఖర్‌రెడ్డి 'వామన ఎంటర్‌ప్రైజెస్' ద్వారా దళిత లీజుదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. పేద రైతులు భూములు ఇవ్వాలని ఒత్తిడి చేసి బెదిరిస్తున్నారని వాపోయారు. వేరుశనగ పంట సాగుచేసుకుంటున్నా భూములు ఇచ్చేయాల్సిందేనని ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. నిలదీసిన 33 మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారని, నిబంధనలకు మించి సిలికాను తవ్వడం వల్ల పంటకు నీరు దొరికే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. తాగునీరు సైతం దొరకడం లేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక అక్రమ సిలికా వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ నెల్లూరు జిల్లాలోని కోట, చిల్లకూరు మండలాల్లో జగన్ అండ్ కో అక్రమ సిలికా విక్రయాల ద్వారా ఇప్పటివరకూ ఐదు వేల కోట్లు దోచుకున్నారన్నారు. దశాబ్దాలుగా సిలికా మైనింగ్‌చేస్తున్న 84 మందిని బెదిరించి సిలికా భూములు లాక్కుంటున్నారన్నారు. ఎటువంటి బిల్లులు లేకుండా పెద్దఎత్తున సిలికాను చెన్నయ్‌కు తరలిస్తూ వైసిపి నేతలు దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాస్తవ లీజుదారులకు న్యాయం చేస్తానన్నారు. నారా లోకేష్ వెంట మాజీ ఎంఎల్ఎ పాసిం సునీల్, మండల నాయకులు వెంకటేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు. రాత్రి వరగలిలో బస చేయనున్నారు.

కర్రీ...వర్రీ...!



కుటుంబానికంతా 'పావు కిలో'తో సరి

- ఏం కొనాలి.. ఏం వండాలి..!
- 'వంట గదుల్లో' మాటల సెగలు
- కూరగాయలన్నీ కిలో రూ.70పైనే
- దోసకాయ మాత్రమే కిలో రూ.20

'ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు' అప్పటికీ ఎప్పటికీ బ్లాక్‌బస్టర్ పాటే.. మార్కెట్లో ధరలు పెరిగినప్పడల్లా సామాన్యునికి చుక్కలు కనిపిస్తాయి. మార్కెట్లో ఏ కూరగాయ ముట్టుకున్నా పేలిపోతున్నాయి. కిలో రూ.70-100 ధర పలుకుతున్నాయి.

దోసకాయ మాత్రమే కిలో 20 పలుకుతోంది. దీంతో మహిళలు ఎక్కువగా దోసకాయతోనే కూరలు వండేస్తున్నారు. దోసకాయ పప్పు, దోసకాయ పచ్చడి, దోసకాయ సాంబారు... ఇలా అన్నీ దోసకాయ కాంబినేషన్‌తోనే...

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

టమోటా అయితే ఏకంగా సెంచరీకి చేరువలో ఉంది. వానలు లేకపోవడం వల్ల కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయని, వర్షాలు పడి నెలరోజులు గడిచేవరకూ ఈ ధరలు ఇలానే ఉంటాయని వ్యాపారవర్గాలు చెబుతున్నాయి. దీంతో చేసేదేమీ లేక మహిళలు కూరగాయలను బంగారంలా ఆచితూచి వాడుతున్నారు. కిలోలు వండే కుటుంబంలో కాల్ కిలోతో సరిపెట్టుకుంటున్నారు. కొద్ది రోజుల ముందు పతనమైన టమోటా నేడు మంచి రేటు వచ్చిందని సంతోషంతో రైతులు ఉన్నా పెరిగిన ధరలతో కొనుగోళ్లు తగ్గాయని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కూరగాయల ధరలను అదుపు చేయకపోతే సామాన్యుడు ఇంకొన్నాళ్లు ధరల మంటలతో అల్లాడిపోయే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. స్థానికంగా పంట అందుబాటులో లేకపోవడం, కూరగాయలను దిగుమతి చేసుకోవడంతో రవాణా ఖర్చులు తడిచి మోపెడై ధరలు అమాంతం పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. అకాల వర్షాలతో కొన్నిచోట్ల పంటలు దెబ్బతినడంతో దిగుబడి తగ్గడంతో రేట్లు పెరిగాయని దళారులు చెబుతున్నారు. ఎండాకాలం అయిపోయిన తరువాత కూరగాయల ధరలు ఆకాశాన్నంటడం వినియోగదారులను బాధిస్తోంది. అయితే వర్షాలు సకాలంలో పడకపోవడం వల్లే పంట ఇంకా చేతికి రాలేదని రైతులు చెబుతున్నారు. బోరు పరిసరాల్లో కూరగాయలు పండించిన రైతు మాత్రం లాభాలను చవిచూస్తున్నాడన్నది వాస్తవం.

తిరుపతి ఇందిరాప్రియదర్శిని కూరగాయల మార్కెట్‌లో సాధారణ రోజుల్లో 20వేలక్వింటాళ్ల కూరగాయలు సరఫరాయ్యేది. మహరాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రలోని కర్నూల్, గుంటూరు జిల్లాలనుంచి కూరగాయలు వస్తాయి. గతవారం రోజులుగా 30నుంచి40శాతం కూడరాని పరిస్థితి నెలకొంది. ఇంకా తిరుపతి రైతుబజార్‌లో కూడా కూరగాయలు తక్కువంగా రవాణా అవుతున్నాయి.

పెరిగిన కూరగాయల ధరలు : టమోటా రూ 80నుంచి 100పలుకుతుంది. పచ్చిమిర్చి రూ 100నుంచి 120వరకు, బెండకాయ రూ 60నుంచి 80వరకు, కాకర రూ 60నుంచి 80వరకు, చిక్కుడు రూ 65నుంచి80వరకు, క్యారేట్ రూ 80నుంచి 100, క్యాప్సికామ్ రూ 80నుంచి 90వరకు, బీరకాయ రూ 60నుంచి 80, దొండకాయ రూ 60నుంచి 80 పలుకుతుంది. అల్లం కిల్లో రూ 250రూపాయిలు పలుకుతుంది. ఆకుకూరలు దిగుబడి తగ్గడంతో కట్ట రూ 15నుంచి 20పలుకుతుంది. అధిక ఉష్ణోగ్రతలు వల్ల ఆకుకూరాలు మార్కెట్‌లో ఎక్కువగా కనబడడం లేదు.

తగ్గిన పచ్చిమిర్చి సరఫరా: గతంలో తిరుపతి మార్కెట్ తమిళనాడుతో పాటు, కర్నూల్, బాపట్ల, రేపల్లే, గిద్దలూరు నుంచి పచ్చిమిర్చి సరఫరా అయ్యేది. ఇపుడు అన్‌సీజన్ కావడంతో కడప జిల్లాలోని పులివెందుల, బాలావారిపల్లె ప్రాంతాల నుంచి మాత్రమే వస్తుంది. ప్రస్తుతం సరఫరా సగానికి పడిపోయింది. 200 బస్తాలు రావడం గగనమైంది. తిరుపతి రైతు బజార్‌లో రూ 80 పలుకుతుంది. ప్రవేట్‌గా ఉన్న అనధికార బజారుల్లో రూ 100నుంచి 120 మిర్చి అమ్మకాలు చేస్తున్నారు. సూపర్‌బజార్‌లో కిల్లో 130 కూడా అమ్ముతున్నారు.

మాంసం ధరలూ పైపైకి..

కూరగాయల ధరలకన్నా మాంసంధరలు ముందే పెరిగాయి. కేజి చికెన్ కిలో 280నుంచి 300పలుకుతుంది. చేపలు కిలో రూ 200, మటన్ దగ్గర దగ్గర కిలో 850నుంచి900లు పలుకుతుంది. సామాన్య మధ్యతరగతి ప్రజలకూ కంటకంగా మారుతుంది. ఇకరోజు రోజుకు పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా పప్పుధాన్యల ధరలు కూడా పెరిగాయి. దీంతో మధ్యతరగతి ప్రజలు ఎమి కొనలే పరిస్థితి ఏర్పడింది. కోడి గడ్లు ఒక డజన్ రూ.80పలుకుతుంది.

తిరిగి టీడీపీ గూటికి ఎస్సీవీ

చంద్రబాబు సమక్షంలో చేరిక

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు తిరిగి టీడీపీ గూటికి చేరారు. గురువారం మంగళగిరిలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం శ్రీకాళహస్తితో ప్రారంభం కావాలనీ, పులివెందులతో సహా రాష్ట్రంలోని 175 స్థానాలను గెలుచుకోవాలని మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఎస్సీవీకి సూచించారు. ఎస్సీవీనాయుడు రాకతో శ్రీకాళహస్తిలో టిడిపి బలం పెరుగుతుందన్నారు. ఎస్సీవీని టీడీపీలోకి సాదరంగా స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ అందరూ ఐకమత్యంతో పని చేయాలని కోరారు. అక్రమ కేసులకు భయపడకుండా ప్రజల మధ్య, నియోజకవర్గంలో ఉండాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఇప్పటికే తాను సూచించినట్లు ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు గుర్తు చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలవక పోతే తెలుగుదేశం పార్టీకి ఇవే చివరి ఎన్నికలు అవుతాయన్నారు. అదే జరిగితే ఆంధ్రప్రదేశ్ నాశనం కావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్రవాడ మునిరామయ్య, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు తదితరులు పాల్గొన్నారు. కాగా మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడుతో పాటు మోహన్ రావు (మాజీ డీసీసీబీ ఛైర్మన్), మోహన్ కిషోర్ నాయుడు (తంగేళ్లపాళెం పీఏసీఎస్ ఛైర్మన్), గురుదశరథన్ (మాజీ స్కిట్ కళాశాల ఛైర్మన్), జి. బాలాజీ (ప్రెసిడెంట్, కొణతనేరి), ఎం.నారాయణ యాదవ్ (మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు), లోకనాథం నాయుడు (మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు), గోగినేని భాస్కరనాయుడు (మాజీ టీడీపీ అధ్యక్షులు), జయరామయ్య (సర్పంచ్, మోదుగులపాళెం), గాండ్ల రవి (బీసీ సెల్ ప్రెసిడెంటు)తో పాటు వందలాది మంది చంద్రబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

'గంటా'లో 'మూర్ఛ'కు మెరుగైన చికిత్స

ప్రజాశక్తి-తిరుపతి సిటి

డా॥ గంటా రాజశేఖర్
Reg. No. 48030(APMC)
DM (Neurology), NIMS, HYDERABAD
MD (Gen. Medicine), SVMC, TIRUPATI
DCH (Paediatrics), KMC, KURNOOL
Dept. of Neurology, SVMC, TIRUPATI

గంటా న్యూరో హాస్పిటల్‌లో మూర్ఛవ్యాధి గ్రస్తులకు మెరుగైన చికిత్సనందిస్తున్నామని ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టరు గంటా రాజశేఖర్ తెలిపారు. రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని గంటా న్యూరో హాస్పిటల్‌లో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ మూర్ఛవ్యాధి పట్ల మూఢ నమ్మకాలను నమ్మి అపోహలు పడవద్దన్నారు. వ్యాధి గ్రస్తులు వైద్యులను సంప్రదించి వారి సలహా మేరకు సరైన మందులను వాడితే ఎలాంటి ఇబ్బందులూ ఉండవన్నారు. తమ ఆసుపత్రిలో నరాల జబ్బులకు అత్యాధునికమైన పరికరాలతో మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా వైద్య సదుపాయాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తలనొప్పి, పక్షవాతము, మతిమరుపు, నరములు తిమురులు, మానసికవైకల్యం, నడుము, మెడ, కండరాల నొప్పలు, మూర్ఛవ్యాధి, వణుకువ్యాధి, నరాల బలహీనత, కళ్లు తిరగడం, వింతప్రవర్తనలు, సంబందించిన వారికి ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నామన్నారు. 2018 నుంచి తిరుపతిలో గంటా న్యూరో ఆసుపత్రిని ఏర్పాటు చేసి, 24 గంటలు అందుబాటులో ఉంటూ రోగులకు వైద్యం అందిస్తున్నారు. నగరంలో 24 గంటలు క్రిటికల్ కేర్ అండ్ బ్రెయిన్ స్ట్రోక్ సెంటర్‌ను మా ఆసుపత్రి ద్వారా అందుబాటులో ఉంచామన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలతో, అందరికి అందుబాటులో కార్పొరేట్ వైద్యాన్ని తక్కువ ఫీజులతో అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ స్థాయిల్లో సైతం క్రమంతప్పకుండా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, వైద్యం అందిస్తున్నామన్నారు. తిరుపతిలో కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ప్రప్రథమంగా వీడియో ఈసిజితో పెద్దలకు, పిల్లలకు, మూర్ఛవ్యాధి నిర్ధారణ, చికిత్స అందజేస్తున్నామని పేర్కొన్నారు. వివరాలకు 6304862259 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

మా ప్రత్యేకతలు: :

- స్ట్రోక్ ఐసియు కలదు
- ఇఇజి (ఎలక్ట్రోఎన్‌ఫలోగ్రామ్) మూర్ఛ, మెదడు, నరముల జబ్బులకు, తలనొప్పి సంబంధిత మెదడు పరిక్షలు.
- ఎన్‌సిఎస్(నర్వ్ కండక్షన్ స్టడీస్)
- నరముల బలహీనత, నరములు తిమురులు మొదలగు జబ్బులు కనుగొను నరముల పరీక్షలు.
- ఎస్ఎస్ఇపి (సొమోటో,సెన్సరి ఎవోక్డ్ పొటెన్షియల్)
- వెన్నుపూస పరిక్షలు.
- బిఇఎఆర్(బ్రైన్ స్ట్రీమ్ ఆడిలోరి ఎవోక్డ్ రెస్పాన్స్)తల తిరుగుడు, చిన్నపిల్లకు నరముల పరిక్షలు.
- విఇపి(విజువల్‌ఎవోక్డ్ పొటెన్షియల్)
- కంటి చూపు నరముల పరీక్షలు.
- మొబైల్ ఎక్స్‌రే యూనిట్.
- ఫిజియోథెరఫి.
- 24గంటలు అత్యవసర కేసులు చూడ బడును.

1నుంచి గోధుమపిండి పంపిణీ: మంత్రి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

జులై 1తేది నుంచి గోధుమపిండి పంపిణి చేస్తున్నట్లు మంత్రి కె .వెంకటనాగేశ్వరావు తెలిపారు. గురువారం తిరుపతి పద్మావతి అతిథి గహానికి చేరుకున్న పౌర సరఫరాల శాఖ మంత్రి కారిమూరి వెంకట నాగేశ్వరావు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సివిల్ సప్లై డిపార్ట్మెంట్ లో నిధులను అడ్డదారిలో వాడారన్నారు. పౌరసరఫరాల శృాఖలో ముఖ్యమంత్రి వినూత్న మార్పులు తెచ్చారన్నారు. రాష్ట్రంలో జులై ఒకటో తేదీ నుంచి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నియోజకవర్గం నుంచి గోదుమపిండి ఇవ్వనున్నట్లు తెలిపారు. మొదట అన్ని పట్టణ ప్రాంతాల్లో ప్రారంభించి, దశలవారీగా అన్ని చౌక దుకాణాల్లో అందించనున్నట్లు చెప్పారు. ఇప్పటికి ట్రైబల్ ప్రాంతాలకే పరిమితమై ఇస్తున్న కందిపప్పును రాష్ట్రం అంతా ఇస్తామన్నారు. చిరుధాన్యం రాగులను పంపిణీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. ధరల నియంత్రణకు సిఎం యాప్ ఏర్పాటుతో ధరలు పెరగకుండా చూస్తామన్నారు. టమోటాను కిలో 50కే రైతులకు అందించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

ఆలయ గగనతలంపై విమాన చక్కర్లు

తిరుపతి బ్యూరో : ఇటీవల కాలంలో తిరుమల కొండపై విమానాలు వెళ్లిన ఘటనలు పలుమార్లు చోటుచేసుకున్నాయి. ఆగమశాస్త్ర నిబంధనల ప్రకారం శ్రీవారి ఆలయం, పరిసరాలపై విమానాలు ప్రయాణించడం నిషిద్ధం. గురువారం ఏకంగా ఆలయం గగనతలంపై నుంచి ఓ విమానం వెళ్ళింది. ఆగమశాస్త్రానికి విరుద్ధంగా.. ఆధ్మాత్మిక క్షేత్రంపై నుంచి విమానాల రాకపోకలు కొనసాగుతున్నాయని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పదే పదే ఇలాంటి ఘటనలు పునరావతం అవుతున్నాయని టీటీడీ అధికారులు ఫిర్యాదు చేసినప్పటికీ.. విమానయానశాఖ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

12న చంద్రయాన్-3 ప్రయోగానికి సిద్ధం : ఇస్రో

ప్రజాశక్తి - సూళ్లూరుపేట

చంద్రయాన్-3 మిషన్ ప్రయోగానికి సిద్ధమని ఇస్రో ప్రకటించింది. 2019లో చంద్రయాన్ 2ను చేపట్టారు. ఈ రెండో మిషన్ విఫలమైంది. మునుపటి లోపాలను సవరించుకుని ఇప్పుడు చంద్రయాన్ 3ను ప్రయోగించేందుకు సిద్ధమయ్యారు.. జూలై 12 నుండి 19 మధ్యన చంద్రయాన్ 3 ప్రయోగం వుంటుందని ఇస్రో తెలిపింది. ఇది చంద్రునిపైకి వెళ్లే భారత్ కు చెందిన అత్యంత బరువైన రాకెట్. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి చంద్రునిపైకి చంద్రయాన్ 3 దూసుకెళ్లనుందన్నారు. చంద్రయాన్ 3 ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం రూ.615 కోట్లు కేటాయించింది. దీనిని జీఎస్ఎల్‌వీ మార్క్ ద్వారా ప్రయోగిస్తున్నారు.

శశిగణేష్‌లో సరికొత్త స్కానింగ్ యంత్రాలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్కానింగ్ పరికరాలతో శశిగణేష్ స్కానింగ్ సెంటర్‌లో నాణ్యమైన స్కానింగ్‌లు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ రేడియాలజిస్టు డాక్టరు శశికళ తెలిపారు. గర్భిణులు తప్పని సరిగా స్కానింగ్ చేసుకోవాలని పేర్కొన్నారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని శశిగణేష్ స్కానింగ్ సెంటర్‌లో ఆమె 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ స్కానింగ్ తీసుకోవడం ద్వారా శిశువు ఎదుగుదల, అంగవైకల్యం, గర్భాశయ, అండాశయంలోని లోపాలను గుర్తించవచ్చని పేర్కొన్నారు. గర్భాశయం, రొమ్ములోని గడ్డలను గుర్తించడం, వయస్సుపైబడ్డ మగవారిలో ప్రొటెస్టేట్ గ్రంధి వాపును గుర్తించడానికి ఉపయోగపడుతుందన్నారు. మూత్రపిండం (కిడ్నీ), పిత్తాశయం (గాల్‌బ్లాడర్)లో రాళ్లను, ఉదరానికి సంబంధించిన సమస్యలను స్కానింగ్ ద్వారా కనుగొనవచ్చున్నారు. ప్రతి గర్భిణీ మూడుసార్లు తప్పకుండా స్కానింగ్ చేయించుకోవాలన్నారు. మొదటి నెలలో గర్భసంచి ఎదుగుదలను పరిశీలించేందుకు, ఐదో నెలలో చిన్నారి ఎదుగుదలను అవయవాలను గుర్తించేందుకు, తొమ్మిదో నెలలో తల్లి రక్షణ ఉమ్మనీరు తదితరాలను పరిశీలించేందుకు స్కానింగ్ చేయించుకోవాలన్నారు. నగరంలోనే ఏకైక, అత్యాధునిక 4డి డిజిటల్ అల్ట్రాసౌండ్, కలర్ డాప్లర్ స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తమ స్కానింగ్ సెంటర్ నందు థైరాయిడ్ గ్రంధికి సంబంధించిన రక్తనాళాలు, కిడ్నీకి సంబంధించిన రక్తనాళాలు, కాళ్లు, చేతులకు రక్తం సరఫరా అయ్యే తేడాలను గుర్తించేందుకు కలర్‌డాప్లర్ స్కానింగ్ పరీక్షలు చేస్తామని పేర్కొన్నారు. నిరుపేదలకు రాయితీ సౌకర్యం తమ స్కానింగ్ సెంటర్ నందు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ ఉదయం తొమ్మిది గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు స్కానింగ్ సెంటర్ అందుబాటులో ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 0877 2223626 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

వేరుశనగ, కంది విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - రేణిగుంట

వెదురుకుప్పం మండలం దామర కుప్పం గ్రామానికి చెందిన 100 మంది రైతులకు వేరుశనగ, కంది విత్తనాలను పంపిణీ చేశామని రాస్ కుషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం కరకంబాడి వద్ద గల రాస్ కుషి విజ్ఞాన కేంద్రం నందు జరిగిన శిక్షణ కార్యక్రమంలో వెదురుకుప్పం మండలం దామర కుప్పం గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆహార భద్రత భాగంగా అధిక దిగుబడి నిచ్చే విశిష్ట వేరుశనగ కంది రకాలను ప్రదర్శన క్షేత్రాల నిమిత్తం పంపిణీ చేశామన్నారు. ప్రతి రైతు ఈ ప్రదర్శన క్షేత్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీలత, డాక్టర్ పద్మజ, డాక్టర్ అనూష, దామర కుప్పం సర్పంచ్ మమత, దామర కుప్పం రైతులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి క్రతువుకు 'సరోగసి' దూడ

వెటర్నరీ వర్సిటీ ఐవిఎఫ్ ప్రయోగం సక్సెస్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల శ్రీవారికి సేవల విషయంలో కొరత ఏర్పడింది. స్వామివారికి కైంకర్యం చేసేందుకు దేశీయ జాతి నాటు ఆవు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆ క్రతువు నిర్వహిస్తున్నారు. దీనిని నివారించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం చేయని ప్రయత్నం అంటూ లేదు. సంప్రదించని శాస్త్రవేత్త అంటూ లేదు. కానీ ఇన్నాళ్లకు వారి కషి ఫలించింది. తిరుమల తిరుపతి వెంకన్నకు దేశీయ నాటు ఆవు పాలు, నెయ్యితో కైంకర్యాలు నిర్వహించేందుకు మార్గం సుగమం అయింది. తిరుపతి వెటర్నరీ యూనివర్సిటీలో చేపట్టిన ఐవీఎఫ్ ప్రయోగం విజయవంతమైంది. అంతరించిపోతున్న దేశీయ ఆవుల ఉత్పత్తిని పెంచేందుకు సరోగసి విధానం ద్వారా శాస్త్రీయంగా తొలి సరో గేట్ ఆవుదూడకు తిరుమల తిరుపతి వెటర్నరీ యూనివర్సిటీ ఆయువు పోసింది. ఐవీఎఫ్ టెక్నాలజీ ద్వారా గిర్ ఆవుపిండాన్ని ఒంగోలు ఆవు గర్భంలో ప్రవేశపెట్టి షాహివాల్ ఎంబ్రియోను ఒంగోలు జాతి ఆవులో అభివద్ధి చేశారు. అనంతరం గర్భవతికాలం పూర్తి అయిన తర్వాత దానిని ఆవు దూడగా పుట్టించారు.

గత ఏడాది టెక్నాలజీ ఉపయోగించి ఆరోగ్యవంతమైన, అధిక ప్రొడక్టివిటీని ఇచ్చే దేశీయ ఆవుల ఉత్పత్తి కోసం వెటర్నరీ యూనివర్సిటీ 3.8 కోట్ల ఖర్చుతో భారీ ప్రాజెక్టు చేపట్టింది. ఐదు సంవత్సరాలలో 350 సరో గేటెడ్ దూడలు పుట్టించడమే లక్ష్యంగా తిరుపతి వెటర్నరీ యూనివర్సిటీలో ఐవిఎఫ్ ప్రయోగం సక్సెస్ అయింది. ఈ ప్రాజెక్టులో భాగంగా 94 సరోగేటివ్ ఆవులను సిద్ధం చేశారు. 18 సరో గేటెడ్ యానిమల్స్ టెస్టింగ్ లో ఉన్నాయి. 11 ఆవుల్లో ఎంబ్రియో ట్రాన్స్ఫర్ చేశారు. సరోగసి విధానం ద్వారా మరో రెండు రోజుల్లో ఇంకో రెండు దూడలకు ఆవులు జన్మనివ్వనున్నాయి.

శ్రీవారి ఆలయానికి రోజుకు 2500 లీటర్ల పాలు అవసరమవుతాయి. ఇందులో రోజుకు 500 లీటర్ల దేశీయ ఆవు పాలు అవసరం ఉంటాయి. స్వదేశీ ఆవుల సంతతి మరింతగా పెరిగితే తిరుమల తిరుపతి దేవస్థానానికి పాల కొరత ఉండదని టీటీడీ వెటర్నరీ యూనివర్సిటీ అధికారులు చెబుతున్నారు. ఇక సరోగసి విధానం కోసం మరో ఐదు మంది దాతలు 500 ఆవులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. రామమయం ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 ఆవులు, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రసాద్ 70 ఆవులను వితరణగా అందజేశారు. ఇక వచ్చే ఐదు సంవత్సరాలలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో 1000 ఆవులను సిద్ధం చేస్తామని అధికారులు చెబుతున్నారు. శ్రీవారి ఆలయం, అమ్మవారి ఆలయం అవసరాల కోసం వీటి పాలను వినియోగిస్తామని అధికారులు చెబుతున్నారు. మొత్తానికి ఇన్నాళ్లు కేవలం ఐవీఎఫ్ విధానంలో మనుషులకు మాత్రమే పిల్లలు పుట్టించేవారు. కానీ ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం వెటర్నరీ అధికారులు ఒక అడుగు ముందుకేసి జంతువుల్లో కూడా ఆ విధానం ద్వారా విజయవంతం కావడం నిజంగా అద్భుతం.

తిరుచానూరులో రక్తదానం

ప్రజాశక్తి-తిరుచానూరు: తిరుచానూరు పంచాయతీ కార్యాలయంలో మోహిత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆర్‌ఆర్ పిలుపు మేరకు రక్తదాన కార్యక్రమాని హజరైన యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యవతను వార్డు మెంబర్ మునేంద్ర రాయల్ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్ రెడ్డి గెలుపునకు ఇదే నాంది అన్నారు. చంద్రగిరి క్షేత్ర స్థాయిలో విస్తత ప్రచారం చేస్తున్న మోహిత్ రెడ్డికి ప్రజలు అడుగడుగునా నీరాజనం పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా మోహిత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యాసామాగ్రి పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రాస్పరో స్కూల్ కరస్పాండెంట్ దశరధరామిరెడ్డి దాతత్వంలో స్థానిక డి.యన్.ఆర్. కమ్యూనిటీ హాల్‌లో విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాధయ్య, కటకం శ్రీను, సాయికిరణ్, మురళీసింగ్, జగదీష్, ప్రసాద్, చిన్నయ్య, రమేష్, రవి, మస్తాన్, శివకుమార్, రామమోహన్, పురుషోత్తమరావు , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ బల్లల వితరణ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని అల్లూరి ఆదిశేషారెడ్డి స్టేడియంలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వాకర్స్, క్రీడాకారుల సౌకర్యార్థం సిమెంటు బల్లలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ధనుంజయరెడ్డి మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు బండి కష్ణారెడ్డి-సంపూర్ణమ్మ, శివప్రసాద్ తల్లిదండ్రులు శ్రీనివాసులు-యోగాంబల జ్ఞాపకార్థం సిమెంట్ బల్లలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు నరసప్ప, సిద్ధారెడ్డి, హరినాథ్ రెడ్డి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నా పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-సత్యవేడు: రైతాంగ సమస్యల పరిష్కారానికై శుక్రవారం విజయవాడలో మహా ధర్నా విజయవంతం చేయాలని రెతు సంఘం సహాయ కార్యదర్శి రమేష్ రైతులతో కలిసి పోస్టర్లు విడుదల చేశారు. గత ఏడాది పంట నష్టపోయిన రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ, పంట బీమా వెంటనే విడుదల చేయాలని, రైతులకు అయిన ఖర్చుకు అదనంగా 50 శాతం కలిపి కనీసం మద్దతు ధర నిర్ణయించాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి కావడానికి అవసరమైన నిధులన్నీ వెంటనే విడుదల చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో గోపి, మంగయ్య, యేసయ్య, సదాశివయ్య, రోశయ్య, మాణిక్యం, వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

యువగళంలో గాలి భానుప్రకాష్

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: గూడూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రలో నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు. లోకేష్‌తో కలిసి పాదయాత్రలో నడిచారు.

వైద్యాధికారిగా డాక్టర్ సురేష్

ప్రజాశక్తి-సత్యవేడు: తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యాధికారిగా డాక్టర్ సురేష్ (జనరల్ మెడిసిన్) గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ రమేష్ సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో పనిచేస్తున్న డాక్టర్ ఎంఎన్ సురేష్‌కు వైద్యాధికారిగా ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర వైద్యశాఖ ఆదేశాలు జారీ చేసింది.

జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-క్యాంపస్: వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఎస్‌వీ యూనివర్సిటీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో జగనన్న అమ్మఒడి నాలుగో విడత సందర్భంగా స్థానిక శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో జగనన్న చిత్రపటానికి విద్యార్థులు అందరితో కలిసి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మన భావితరాలు ప్రపంచాన్నేలే స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో గతంలో ఎన్నడూ లేనన్ని సంక్షేమ పథకాలను విద్యారంగంలో మన ప్రభుత్వంలో ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి భాగం నాయకులు ముని, నరేష్, అక్బర్ ,హేమ్చంద్, పవన్, కలందర్, గౌతమ్, చందు తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక .. బక్రీద్

చిన్నగొట్టిగలు

గూడూరు



తిరుపతి(మంగళం)

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: మండలంలోని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు ఎస్.సాజహాన్, గౌసియా మస్జిద్ ముత్తువల్లి, ఆరీఫ్ ఖాన్, సత్తార్ ఖాన్, కదీర్, షబ్బీర్‌లు మాట్లాడుతూ ఒకానొక సందర్భంలో మహా ప్రవక్త అల్లాహ్ ప్రభువు అవధూత ఇబ్రహీంను పరీక్షించదలిచాడు. ప్రభువాజ్ఞను శిరసా వహించిన ఇబ్రహీం తన కన్న కొడుకు ఇస్మాయిల్ని బలిపీఠమెక్కించాడు. తండ్రి ఆదేశాన్ని వినయంగా ఒప్పుకొని సత్వరమే బలిదానానికి సిద్ధపడ్డాడు. విస్తుపోయిన అల్లాహ్ బలిపీఠంపై బకరాను పెట్టి ఇస్మాయిల్ని రక్షించాడు. ఇబ్రహీం త్యాగధనుడు ఇస్మాయిల్ త్యాగశీలి. వినయ విధేయతలకు సూచికగా బక్రీద్ పండును జరుపుకోవడం జరుగుతుందని వివరించారు. చిన్న గొట్టిగల్లులో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

గూడూరు టౌన్ : గూడూరు నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు, సోదరీమణులందరికీ ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు గురువారం బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. గూడూరు పట్టణంలోని పెద్ద మసీదులో ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొమిడి శ్రీనివాసులు, ముస్లిం మైనారిటీలు అజిజ్ ఖాన్, జిలానీ బాషా, బాబా భాయ్, అల్తాఫ్, సందని, అహమద్ బాషా, షబ్బీర్, మదర్ తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: త్యాగం, ప్రేమ, కరుణ, మతసామరస్యానికి నిదర్శనం బక్రీద్ పండుగ. గురువారం పుత్తూరు పట్టణంలోని మసీదుల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మత పెద్దలు మహమ్మద్ నబీ, రఫీ అహ్మద్, గౌస్‌బాష, ఖాజాపీర్, మహమ్మద్‌లి రఫీ, హమీద్ బాషా, శబ్బర్, శంషు, రసూల్, షకీల్‌లి, జబీర్, నజీర్, యూనాస్, కరీమా తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట: రేణిగుంట పట్టణంలో గురువారం ఈద్గా మైదానం వద్ద ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. మసీదు నుంచి ఈద్గా వరకు నడుచుకొని వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో రేణిగుంట మసీదు మతపెద్దలు, ముస్లిం సోదరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): మంగళంలోని బీటీఆర్ కాలనీ వద్ద ఉన్న ఈద్గా మైదానంలో గురువారం బక్రీద్ పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చాన్‌బాషా(మెడికల్), సెంట్రింగ్ చాన్‌బాషా, ముతువలీ, మహబూబ్ పీరా, అజీ, ఇమామ్‌లు పాల్గొన్నారు.

వైభవంగా గంగజాతర

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వడమాలపేట మండలం ఎస్‌బీఆర్‌పురంలో గురువారం నడివీధి గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ఉదయం అంబళ్ళు, సాయంత్రం పొంగళు పెట్టి నైవేద్యం సమర్పించారు. సర్పంచ్ మణి రాజు దంపతులు, బాబురాజు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, ఆలయ కమిటీ ఛైర్మన్ గెడ్డం సుబ్రహ్మణ్యం యాదవ్, పెద్దగొల్ల సుబ్రహ్మణ్యం యాదవ్, పెద్దబ్బ రాజు, శ్యామయ్య, భాస్కర్ రాజు, మాధవ రాజు, కష్ణమరాజు, చంద్రశేఖర్ రాజు, ప్రసాద్ రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని సి.పి.ఎం. పార్టీ ఆధ్వర్యంలో పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలని గతవారం రోజులుగా పోలవరం పోరుకేక మహా పాదయాత్ర జరుగుతోంది. బాధితుల క్షేమం కోసం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా గూడూరు సీపీఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల కోసం గతవారం రోజులుగా విరాళాలు సేకరించామన్నారు. కార్యక్రమంలో సి.ఐ. టి.యు నాయకులు బి.వి.రమణయ్య, కె.వి.పి.ఎస్ నాయకులు అడపాల ప్రసాద్, యస్.సురేష్, బి.చంద్రయ్య, గోపినాధ్ తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట తహశీల్దారుగా ఉదయ్ సంతోష్

ప్రజాశక్తి-రేణిగుంట: రేణిగుంట తహశీల్దారుగా ఉదయ్ సంతోష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. తహశీల్దారును డిప్యూటీ తహశీల్దారు ప్రేమ్ కుమార్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వీఆర్వో రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్‌పై దాడి హేయమైన చర్య

ప్రజాశక్తి-వెంకటగిరి: కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం దళితులపై చిత్తశుద్ధి ఉంటే భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ ఆజాద్ పై కాల్పులు జరిపిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజా సంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపకులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వెంకటగిరి పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ప్రజా సంఘాల ఐక్య వేదిక కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు గద్దల మునెయ్య, మాల ఐక్యవేదిక నాయకులు నర్సింహులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరుమూల పాపారావు, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు ఎస్ కే రఫీ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పథకాలతో సంక్షేమం



ప్రజాశక్తి-క్యాంపస్: వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎస్‌వీయూ పరిపాల భవన్ ఎదుట 24 కేజీల కేక్ ని కట్ చేసి ఘనంగా నిర్వహించారు. జగనన్న చేసిన సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలందరూ సంతోషాలతో హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసీపీ విద్యార్థి విభాగం నాయకులు ముని, నరేష్, హేమచంద్, యుగంధర్, సాయి, పవన్, కలందర్, అక్షయ్, వినోద్, సుధీర్, మనోజ్, నాగరాజు, సిద్ధా, చందు, గౌతమ్ పాల్గొన్నారు.

లోకేష్.. నోరు అదుపులో పెట్టుకో..!

- ఎమ్మెల్యే వరప్రసాదరావు

ప్రజాశక్తి-గూడూరు టౌన్: 'వయస్సులో చిన్నవాడివి.. మంత్రిగా పనిచేశావు.. రాజకీయంలో అనుభవం లేని వాడివి.. మా ముఖ్యమంత్రిని, అధికారులను, ప్రజాప్రతినిధులను, ఎమ్మెల్యేలను మాట్లాడేటప్పుడు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం నీకు తగదు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిది' అని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు నారా లోకేష్ బాబుపై ఫైరయ్యారు. గురువారం ఆయన గూడూరులో విలేకర్లతో సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. మంచి సంస్కారంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పెంచాడన్నారు. కనీసం వార్డు మెంబర్‌గా గెలవలేని లోకేష్ ముఖ్యమంత్రి గురించి మాట్లాడటం ఏంటన్నారు. రాష్ట్రాన్ని అభివద్ధి చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రతిఒక్కటి నెరవేర్చి ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందజేశారన్నారు. టిడిపి ప్రభుత్వంలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని.. అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా టిడిపి ఉండేదని.. ప్రజలెవరూ మాటలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. మాజీ సీఎం వైఎస్సార్ కొడుకుగా జగన్ ఎలా మాట్లాడుతున్నారో లోకేష్ నేర్చుకోవాలన్నారు. ఏపీ లో సంక్షేమ కార్యక్రమాలు చూసి ఓర్వలేక విషం కక్కుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బొమ్మిడి శ్రీనివాసులు, మనుబోలు సతీష్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోపణలు చేసేముందు వాస్తవాలు తెలుసుకోవాలి



ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు రెండో పట్టణ పరిధిలోని వైసీపీ సీనియర్ నాయకులు కోడూరు మీరారెడ్డి తన నివాసంలో ఆయన అనుచరులు , వైసీపీ నాయకులు , కార్యకర్తలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోడూరుమీరారెడ్డి మాట్లాడుతూ లోకేష్ ముందు మంగళగిరిలో పోటీ చేసి గెలవాలని.. ఆ తర్వాత రాజకీయ నాయకుడు అవుతావన్నారు. 30 సంవత్సరాల నుండి రాజకీయాలు చేస్తున్న మాపై ఆరోపణలు ఏంటని.. నిజం ఏంటో కోటమ్మ తల్లి ముత్యాలమ్మ తల్లి వద్ద ప్రమాణం చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నానన్నారు. ఇష్టం వచ్చినట్లు ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ ను చదివి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అనంతరం నిరసనకు బయలుదేరుతుండగా డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్‌లు అడ్డుకొని సర్దిచెప్పారు. అనంతరం లోకేష్ దిష్టి బొమ్మని దహనం చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గూడూరు రాజేశ్వర రెడ్డి , శ్రీనివాసులు రెడ్డి, శంకర్‌రెడ్డి, సుభన్, రవి రాజు, శేషు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సర్వే పగడ్బందీగా చేపట్టాలి

- గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్

ప్రజాశక్తి -గూడూరు: జగనన్న సురక్ష గడపగడప సర్వే కార్యక్రమం పగడ్బందీగా చేపట్టాలని.. కుటుంబాలకు అవసరమైన ధ్రువపత్రాలు అందించేలా అధికారులు చూడాలని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ పరిధిలో విస్తతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో సర్వేలోని సచివాలయ ఉద్యోగులకు, వాలంటీర్లకు పలు సూచనలు, సలహాలు చేయడం జరుగుతుందన్నారు. సురక్ష సర్వే జరిగిన 7వ రోజు కుటుంబాలకు అవసరమైన ధ్రువపత్రాలను క్యాంపు నిర్వహించి అందించాలన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం 11 రకాల సర్టిఫికెట్స్ ఉచితంగా మంజూరు చేయడం జరుగుతుందని.. ఎవరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఈ అవకాశాన్ని గూడూరు నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

టీడీపీ అధికారంతోనే సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-క్యాంపస్: 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని స్పష్టం చేశారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" కార్యక్రమంలో భాగంగా 36వ రోజు పులివర్తి నాని గారు గురువారం తిరుపతి రూరల్ మండలం, పేరూరు పంచాయితీ కాలనీ, గరుడ ఎన్ క్లేవ్, ఎన్టీఆర్ కాలనీలలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో టీటీడీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేద పాఠశాల నిర్వహణ అభినందనీయం

- ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్ : ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నతుమ్మలగుంట శ్రీ కళ్యాణ వేంకటేశ్వర వేద పాఠశాల మొదటి స్నాతకోత్సవం వేడుక అంగరంగ వైభవంగా సాగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన టీటీడీ ఈవో ఎ.వి.ధర్మారెడ్డికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించగా.. వేద పండితులు పూర్ణకుంభం స్వాగతం పలికారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. 8 సంవత్సరాల పాటు వేద విద్య శుక్ల, యజుర్వేదంను అభ్యసించిన విద్యార్థులకు యోగ్యతా పత్రంను అందజేశారు. అలాగే 10 గ్రాములు వెండి పతకం బహూకరించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా చెవిరెడ్డి సొంత నిధులతో రూ.3 లక్షల నగదును అందజేశారు. ఎ.వి.ధర్మారెడ్డి మాట్లాడుతూ వేద విద్య పరిరక్షణ బాధ్యత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు తీసుకోవడం చాలా గొప్ప విషయమని టీటీడీ ఈవో ఎ.వి.ధర్మారెడ్డి పేర్కొన్నారు. టీటీడీ వంటి అతి పెద్ద సంస్థ 7 వేద పాఠశాలలను మాత్రమే నిర్వహిస్తోందన్నారు. వేదం చెప్పే అధ్యాపకుల కొరత బాగానే ఉందన్నారు.. విద్యను అభ్యసించే విద్యార్థులు తక్కువ శాతం ఉన్నారన్నారు. ఈ క్రమంలో వేద పాఠశాల నిర్వహణ చాలా కష్టతరమైనది.. అయినా వేద పాఠశాల నిర్వహణకు సంకల్పించడాన్ని కొనియాడారు. చెవిరెడ్డి వంటి వ్యక్తులు అరుదుగా ఉంటారన్నారు. నలుగురు విద్యార్థులతో ప్రారంభమైన వేద పాఠశాలను నేడు 25 ఎకరాల విస్తీర్ణంలో ప్రపంచ స్థాయిలో తీర్చిదిద్దేందుకు సంకల్పించడం శుభ పరిణామమన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు, స్వామిపై చెవిరెడ్డి కి ఉన్న అపారమైన నమ్మకంతో వేద పాఠశాల విజయవంతంగా అభివద్ధి పథంలో పయనిస్తుందన్నారు. టీటీడీ తరపున తుమ్మలగుంట వేద పాఠశాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. చెవిరెడ్డి సంకల్పం సిద్ధించాలని కోరారు.

ఘనంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను గురువారం తుమ్మలగుంటలోని ఆయన నివాసం వద్ద వైసిపి శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మంగళం పరిధిలోని రణధీరపురం గ్రామ పంచాయతీకి చెందిన వైసిపి నాయకులు తుంటి సుధాయాధవ్ ఆధ్వర్యంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి క్రేన్‌తో భారి గజమాల వేసి పుట్టినరోజు శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పాటల సీడీని ఆవిష్కరించిన చెవిరెడ్డి మోహిత్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) : భవిష్యత్తు యువ నాయకుడిగా చంద్రగిరి నియోజికవర్గంలో ప్రజల ఆధరాభిమానాలను చూరగొనుతున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డిపై రణధీరపురం వైసిపి ఇన్‌ఛార్జి, సప్తగిరి కాలనీ పంచాయతీ వైసిపి ఇన్‌ఛార్జి అశోక్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మోహిత్‌రెడ్డిపై పాటలను తయారు చేయించారు. మోహిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తుమ్మలగుంటలో వైసిపి వార్డు మెంబర్లు, నాయకులతో కలిసి పాటల సీడిని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెరేంద్రరెడ్డి, మహ్మద్ ఖాసిం భాషా, నాగరాజు, మురగేష్, మురళి, భాస్కర్‌యాదవ్, సురేంద్ర, సతీష్, సోము, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి రోటరీ క్లబ్‌కు సేవా పురస్కారాలు

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): గత 64 సంవత్సరాలుగా సేవా చరిత్రను కలిగిన తిరుపతి రోటరీ క్లబ్‌కు 2022-23 గాను ఇటీవల బెంగళూరు కేంద్రంగా నిర్వహించిన అవార్డుల సభలో సేవా పురస్కారాలను ప్రదానం చేశారని తిరుపతి రోటరీ క్లబ్ అధ్యక్షులు కోర వెంకట చలపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రోటరీ క్లబ్‌కు బెస్ట్ క్లబ్ అవార్డు, బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు ఇలా పలు విబాగాల్లో తిరుపతి రోటరీ క్లబ్ సేవలను పురస్కారాలు అందాయన్నారు. ఇన్నేళ్లుగా సహకరిస్తూ వస్తున్న క్లబ్ కోశాధికారి రాజేష్‌కుమార్, డైరెక్టర్లు కరుణానిధి, శ్రీదత్, రెడ్డెప్ప రెడ్డి, బాలాజీ చౌదరి, రవికుమార్, హేమచంద్ర, పురుషోత్తం రెడ్డి, దామోదరం, జయరాం ప్రసాద్, తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

దేశ అభివృద్ధి సూచికలో గణాంకాలే ప్రామాణికం

ప్రజాశక్తి-క్యాంపస్: ఏ దేశ అభివృద్ధి సూచికలు అయినా గణాంకాలే ప్రామాణికం వహిస్తాయని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి. భారతి పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబిలిటీ స్టాటిస్టిక్స్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సాంఖ్యక శాస్త్రం పూర్వ విద్యార్థులు సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య ప్రశాంత్ చంద్ర మహలనోబిస్ 131వ జయంతి సందర్భంగా 17వ జాతీయ గణాంక దినోత్సవం సావేరి అతిథి గహంలోని సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అభివద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో సాంఖ్యక శాస్త్ర విభాగం ప్రాముఖ్యత సాంఖ్యక శాస్త్ర, గణాంక శాస్త్రం ఆవశ్యకతను గురించి వివరించారు. యూనివర్సిటీలో స్టాటిస్టిక్స్‌లో నాలుగు సంవత్సరాల ఆనర్స్ డిగ్రీని 2023-24 సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఐఎస్‌పీఎస్ కన్సల్టెన్సీ సర్వీస్ సెల్‌ను ఎస్‌వీ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఆర్.రామమూర్తి ప్రారంభించారు. ముఖ్య వక్త ఆచార్య మార్టిన్ లూథర్ విలియమ్స్ మాట్లాడుతూ గణాంకాల వినియోగాన్ని వివరించారు. కుప్పంలోని ద్రావిడ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి, ప్రముఖ గణాంక శాస్త్రవేత్తలు చేసిన కృషిని ప్రారంభోత్సవ కార్యక్రమ అధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడారు. ఐఎస్‌పీఎస్ అధ్యక్షుడు ఆచార్య ఆర్.రాజశేఖర్‌రెడ్డి, ఈసీ మెంబర్ డాక్టర్ పి.లావణ్యకుమారి, కార్యక్రమ ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్టాటిస్టిక్స్ విభాగాధిపతి ఇంచార్జి డాక్టర్ ఎం.శివపార్వతి పాల్గొన్నారు.

IN THE COURT OF ADDITIONAL SUBJUDGE, PONNERI
I.A. No. 1 of 2022
in
O.S. No. 124 of 2014

J. Girish Kumar ... Petltioner/Plaintiff
-Vs-
1.Balakrisnan (died)
2.The District Collector
Thiruvallur District
3.The Tahsildar, Ponneri
- 1 to 3 respondents/1 to 3 defendants
4.Chellammal
5.Latha **- 4 & 5 respondents / Proposed Defendants 4 & 5**

To
R_4 -Chellammal, W/o. Late. Kistaiah, Kappalur Kandigai Village, Naidupettai Mandalam, Nellore District, A.P. State.

Madam,
The Petitioner/Plaintiff filed a suit against the defendants 1 to 3 for the relief of declaration of Plaintiff's title and consequential relief of permanent injunction and declaration that the cancellation of Settlement Deed. The 1st defendant was dead. The 4th and 5th respondents added as parties in this petition/suit. The above petition is posted on 10.07.2023 for your appearance. Hence appear before the Hon'ble Court on 10.07.2023 at 10.30 a.m. If you have any objection, you may appear in person or through an Advocate on the said day. If you fail to do so, you will be set exparte.

R. MANICKAVELU
Advocate, Ponneri - 601204
Mobile No : 8754685865